بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 07.07.2023 (Telugu)**

# బదర్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 07.07.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۝ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۝ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۝ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۝ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۝ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۝

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

గత ఖుత్బాలో మక్కా అవిశ్వాసులపై ముస్లిముల భయము గురించి అబూజహల్, ఉత్బా మధ్య యుద్ధము చేయుట గురించి తలెత్తిన విభేదాలు ప్రస్తావించబడెను. కాని అబూజహల్ నిందించడంతో ఉత్బా యుద్ధ ప్రకటన చేసెను. ఇలా పూర్తిగా యుద్ధము ప్రారంభమయ్యెను.

ఉత్బా బిన్ రబీఅ తన సోదరుడు షైబ బిన్ రబీఅ మరియు తన కుమారుడు వలీద్ బిన్ ఉత్బా మధ్య నడుస్తు ముందుకు వచ్చి, వరుసలను దాటి విడి విడిగా యుద్ధానికి రావాలని సవాలు విసిరెను. హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు ఉల్లేఖించిరి. సమాధానంగా కొందరు అన్సార్ నవయువకులు ఉత్బాకు సమాధానమివ్వగా మీరెవరు? అని అతడు అడిగెను. వారు తెలిపిన తర్వాత అతడిట్లనెను. మాకు మీతో ఎలాంటి సంబంధము లేదు. మేము కేవలం మా బంధువులతో యుద్ధము చేయుటకు సంకల్పించిచితిమి. అనంతరం వెంటనే గట్టిగా ఇట్లనెను. ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) మా బంధువులలోని మాకు సమఉజ్జీలుగా ఉన్న వారిని మాకు పోటీగా పంపుము. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హంజ! లే, ఓ అలీ! లే, ఓ ఉబైదహ్ బిన్ హారిస్! లే. (హంజ వారి స.అ.స. చిన్నాన కాగా అలీ, ఉబైదహ్ వారి స.అ.స. చిన్నాన వరుస సోదరులు) హజ్రత్ అలీ (రజి) ఇట్లు తెలిపిరి. ఉత్బాకు పోటీగా హంజ వెళ్లగా నేను షైబహ్‌కు పోటీగా వెళ్లాను. ఉబైదహ్‌కు వలీద్‌కు మధ్య రెండు పోటీలు జరిగినవి. ఇద్దరు ఒకరు మరొకరిపై దాడి చేసి గాయ పర్చుకొనిరి. కావున మేము వలీద్ వైపు దృష్టి సారించి అతణ్ణి హతమార్చి, ఉబైదహ్‌ను ఎత్తుకొని వచ్చితిమి. హజ్రత్ హంజ (రజి), హజ్రత్ అలీ (రజి) తమ శత్రువులను చంపివేసిరి.

హజ్రత్ హంజ (రజి), హజ్రత్ అలీ (రజి) తమ సహచరుడు ఉబైదహ్ బిన్ హారిస్‌ను ఎత్తుకొని తమ సైన్యములోకి తీసుకొచ్చిరి. వారి ఒక కాలు తెగిపోయెను. వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ప్రవేశపెట్టగా ఉబైదహ్ ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త! స.అ.స నేను అమరుడను కాదా? నిశ్చయంగా నువ్వు అమరుడవే అని వారు స.అ.స. బదులిచ్చిరి. ఉబైదహ్ బిన్ హారిస్ (రజి)

ఈ గాయాలతో కోలుకోలేక పోయిరి. బదర్ నుండి తిరిగి వస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందిరి.

రెండు సైన్యములు పోటీకి దిగినప్పుడు అనగా భీకర యుద్ధము మొదలైనప్పుడు అబూజహల్ ఇట్లు ప్రార్థన చేసెను. మాలోని ఎవరైతే సమీప బంధువులను విడదీస్తున్నాడో, ఇంతకు ముందు మేము వినని విషయములు చెప్తున్నాడో, నువ్వు అతణ్ణి నేడు నాశనమొనర్చుము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము పవిత్రము, మంచిది కాదనే నమ్మకము అబూజహల్‌కు ఉండెనని తెలుస్తుంది. నూజుబిల్లాహ్. అందుకే అతడు హృదయపూర్వకంగా ప్రార్థన చేశాడు. ఈ దుఆ తర్వాత బహుశా ఒక్క గంట కూడ అతడు బ్రతక లేక పోయెను. దేవుని ప్రకోపము అదే స్థలములో అతని తల నరికి పారేసెను. ఎవరి జీవితమును మలినమని అంటుండెనో వారు స.అ.స. ఆ మైదానము నుండి విజయము, సఫలముతో తిరిగి వచ్చిరి.

అన్ని రకాల యుద్ధ సామాగ్రిని అలంకరించుకొని ఇస్లాంను నామరూపాల్లేకుండా అంతమొందించాలనే సంకల్పముతో ముస్లిముల కంటే మూడు రెట్లు అధికంగా ఉన్న సైన్యము మైదానములో దిగెను. ముస్లిములు సంఖ్యలో తక్కువ ఉండిరి. కాని సజీవ విశ్వాసము వారిలో మహిమాన్విత శక్తిని పూరించెను. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ స్వతంత్ర బానిస హజ్రత్ మహజ్ (రజి)పై ఒక బాణముతో దాడి చేసినందున వారు అమరులైరి. ముస్లిములలో అమరులైన మొదటి వ్యక్తి వీరే.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేడు సహనము వహిస్తు పుణ్యమునాశిస్తు వీపు చూపుతు పారిపోకుండా యుద్ధము చేసిన వ్యక్తిని దేవుడు స్వర్గమునకు పంపించును. దీనిని విన్న బనీ సల్మా తెగస్థుడైన ఉమైర్ బిన్ హామామ్ (రజి) ఇట్లనిరి. (అప్పుడు వారి చేతిలో కొన్ని ఖర్జూరములుండెను. వాటిని వారు తింటుండిరి.) అద్భుతం! నాకు మరియు స్వర్గము మధ్య కేవలం ఇంత దూరము అనగా వీరు నన్ను హత్య చేయునంత సమయము మాత్రమే ఉన్నదా. అనంతరం వారు తమ ఖడ్గము పట్టుకొని వీరోచితంగా యుద్ధము చేస్తూ అమరులైరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అఫ్రా కుమారులు ఔఫ్ బిన్ హారిస్ (రజి) హుజూర్ స.అ.స.తో ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త స.అ.స.! అల్లాహ్ తఆలా తన దాసుని ఏ మాటతో ఆనందిస్తాడు. వారు స.అ.స. ఇట్లనిరి. రక్షణ కవచం మొదలగు యుద్ధ వస్త్రములు ధరించకుండానే శత్రువును హతమార్చడంతో. అప్పుడు వారు (రజి) తమ రక్షణ కవచం తీసి పడేసిరి. అనంతరం అనేక మంది అవిశ్వాసులను హతమార్చి తాము కూడ అమరులైరి.

యుద్ధము ముగిసిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతుల మధ్య నిలబడి అబూజహల్‌ను వెతకడం మొదలు పెట్టిరి. వారికి స.అ.స. అతను లభించకపోవడంతో ఇట్లు దుఆ చేసిరి. اَللّٰهُمَّ لَا تُعْجِزْنِيْ فِرْعَوْنَ هٰذِهِ الْاُمَّةِ అనగా ఓ అల్లాహ్! నువ్వు నన్ను ఈ సమాజ ఫిరౌన్‌కు పోటీగా శక్తిహీనుణ్ణి చేయకుము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో అబూజహల్‌ను అతని మోకాలికి ఉన్న గాయపు గుర్తుతో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) గుర్తు పట్టి క్షతగాత్రునిగా పొందిరి. అతడు కొనఊపిరితో ఉండెను. వారు (రజి) అడగగా అతడు నా మెడను పొడుగ్గా కోయమనే కోరికను వెల్లడించెను. వారు (రజి) ఇట్లనిరి. నేను నీ ఈ కోరికను కూడ పూర్తి కానివ్వను. అనంతరం

తల దగ్గరికి అతని మొండం కోసి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో వారి పాదాల వద్ద పడేసిరి. తర్వాత వారు (స.అ.స.) అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపి ఇట్లు దుఆ చేసిరి. اَللّٰہُ الَّذِیْ لَآ اِلٰہَ غَیْرُہٗ అనగా అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవము లేదు. మరో కథనములో ఇట్లు గలదు. వారు స.అ.స. ఇట్లు కూడ దుఆ చేసిరి. ఓ అల్లాహ్! అతడు నీ శిక్ష నుండి తప్పించుకోని పోకూడదు. హజ్రత్ ఖతాదహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ప్రతి సమాజానికి ఒక ఫిర్ఔన్ ఉంటాడు. ఈ సమాజ ఫిర్ఔన్ అబూజహల్ అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అబూజహల్‌ను ఫిర్ఔన్ అంటారు కాని నా దృష్టిలో ఇతడు ఫిర్ఔన్‌ను హీనుడు. ఎందుకనగా ఫిర్ఔన్ చివరికి ఇట్లు ఒప్పుకొనెను. اٰمَنۡتُ اَنَّہٗ لَاۤ اِلٰہَ اِلَّا الَّذِیۡۤ اٰمَنَتۡ بِہٖ بَنُوۡۤا اِسۡرَآءِیۡلَ అనగా "ఇస్రాయిల్ సంతానము విశ్వసించిన వానిని నేను విశ్వసించితిని. అతడు తప్ప మరే దైవము లేదు." కాని ఇతడు ప్రాణము పోతున్నప్పుడు కూడ విశ్వసించ లేదు. మక్కాలో మొత్తం పీడనము ఇతడే సృష్టించెను. ఇతడు ఎంతో గర్వితుడు, అహంకారి, వైభవము, మర్యాదను ఆశిస్తుండేవాడు.

అల్ అన్ఫాల్ సూక్తి وَمَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى అనగా రాళ్ళు నీవు విసరలేదు. అల్లాహ్ విసిరి వుండెను. దీనిని విశ్లేషిస్తు హజ్రత్ ఇమామ్ రాజీ రహ్మహుల్లాహ్ ఇట్లు వ్రాశారు. ఖురైషీలు యుద్ధమునకు దిగినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఈ ఖురైష్ తెగస్తులు తమ అశ్వములు, ఆయుధములతో నీ ప్రవక్తను తిరస్కరిస్తు, నిరాకరిస్తు గర్వంగా వచ్చినారు. ఓ అల్లాహ్! నువ్వు నాతో చేసిన వాగ్దానమును నేను నీతో యాచిస్తున్నాను. అప్పుడు జిబ్రాయీల్ (అ) అవతరించి, ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఒక పిడికెడు మట్టి తీసుకొని ఈ అవిశ్వాసుల వైపు విసిరి వేయండి. ఇరువురు సైన్యములు యుద్ధములో తలపడు తున్నప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం పిడికెడు మట్టిని అవిశ్వాసుల ముఖముల వైపు విసిరి వేసిరి. తద్వారా అన్యారాధకులు తమ కండ్లను రుద్దుకోవడం మొదలు పెట్టిరి. ఫలితంగా వారు ఓటమికి గురైరి. మరల అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. وَمَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى అనగా రాళ్ళు నీవు విసరలేదు. అల్లాహ్ విసిరి వుండెను. ఎందుకనగా వారు స.అ.స. విసరడంతో ఒక మానవుని స్థాయికి మించి ప్రభావ ఉండదు. అందుకే అల్లాహ్ దానిని విసిరెను. దీని ఫలితంగా ఆ మట్టి అణువులు వారి కండ్ల వరకు చేరుకున్నవి. పవిత్ర ప్రవక్త స.అ.స. విసిరినారు. కాని దాని ప్రభావం మాత్రం అల్లాహ్ తఆలా తరపున వెలువడెను.

హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం వారి స.అ.స. వద్దకు వచ్చి ఇట్లనిరి. మీరు ముస్లిములలో బదర్ అనుచరులకు ఎలాంటి స్థానమిస్తారు? ఉత్తమ ముస్లిములు లేదా ఇటువంటి విషయమే చెప్పిరి. జిబ్రాయీల్ (అ) ఇట్లనిరి. బదర్ యుద్ధములో పాల్గొన్న దేవదూతలు కూడ ఉత్తములే.

దేవదూతల అవతరణ విశ్వాసులకు ఒక శుభవార్త, సంతృప్తి కొరకు తప్ప దేవదూతలు భౌతికంగా యుద్ధములో పాల్గొనలేదని కొందరంటారు. ఈ అభిప్రయాము సరియైన హదీసుల భావమునకు విరుద్ధమని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తేల్చి చెప్పిరి. కాని సహాయమునకు ఒక్క దేవదూత

సరిపోవునప్పుడు వేలాది దేవదూతలు ఎందుకు అవతరించారనే సందేహము ఇక్కడ కలుగవచ్చును. ఇమామ్ ఇబ్న్ ఇట్లు వ్రాసిరి. అల్లాహ్ తఆలా తరపున దేవదూతల అవతరణ, ముస్లిములకు ఈ విషయము ఒక శుభవార్తగా తెలుపబడెను. వాస్తవానికి అల్లాహ్ తఅలా దేవదూతలు లేకుండానే తన శత్రువులకు విరుద్ధంగా ముస్లిములకు సహాయము అందించగలడు.

పూర్తి యుద్ధము మొదలైన తర్వాత కొద్ది సమయంలోనే అన్యారాధకుల సైన్యంలో విఫల, ఆందోళన సంకేతములు వెలువడడం మొదలయ్యెను. ముస్లిముల వపరీత దాడుల వలన వారి వరుసలు చెల్లా చెదురైనవి. వారిలో తొక్కిసలాట మొదలయ్యెను. ముస్లిములు వారిని వెంబడించి, వారిని ఓడించిరి.

ఈ యుద్ధము అన్యారాధకుల ఓటమి మరియు ముస్లిముల స్పష్ట విజయముతో ముగిసెను. ఇందులో 14 మంది ముస్లిములు (ఆరుగురు ముహాజిర్లు, ఎనిమిది మంది అన్సార్) అమరులైరి. కాని అన్యారాధకులకు తీవ్ర నష్టము వాటిల్లెను. వారి 70 మంది హతమవగా 70 మంది బంధించబడిరి. వీరిలో దాదాపు నాయకులు, పెద్ద పెద్ద ధనికులుండిరి.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని దుఆల గురించి సూచించదలచితిని. పాలస్తీనా ముస్లిముల కొరకు కూడ దుఆ చేయండి. వారి హక్కులను చెల్లించగల నాయకుడు వారికి లభించును గాక! ముస్లిములు ఏకమైనచో వారు ఈ కష్టముల నుండి మోక్షము పొందవచ్చును.

ఇలాగే స్వీడన్‌తో పాటు మరి కొన్ని దేశములలో అభిప్రాయ స్వేచ్ఛ, మత స్వతంత్రత పేరిట అనుచిత కార్యాకలాపాలకు పాల్పడుతున్న వారికి పూర్తి స్వేచ్ఛ లభించినది. ఈ సాకుతో ప్రతి రోజు ముస్లిముల మనోభావాలతో ఆడుకొంటూ ముస్లిముల మనోభావాలను దెబ్బ తీస్తూ కొన్ని చర్యలకు వారు పాల్పడుతున్నారు. అల్లాహ్ తఆలాయే వారిని శిక్షించుగాక!

ఫ్రాన్స్ పరిస్థితులను చూసినచో అక్కడ కూడ ముస్లిములను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముస్లిముల ప్రతిస్పందన కూడ సరిగ్గా లేదు. ముస్లిములు తమ కార్యకలాపాలను ఇస్లాం బోధనకు అనుగుణంగా మార్చుకోవలెను. ముస్లిముల మాటలు చేతలు ఇస్లామీయ బోధనకు అనుగుణంగా మారినప్పుడే వారికి సఫలములు లభించును. ప్రపంచము ఎంతో పెద్ద వినాశనము వైపు వెళ్తున్నదని నేను అనేక సార్లు స్పష్టం చేశాను. అల్లాహ్ తఆలా కరుణించుగాక!

ఇదే విధంగా పాకిస్తాన్‌లోని అహ్మదీయుల కొరకు కూడ చాలా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారిని కూడ ప్రతి నష్టము నుండి రక్షించుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*